ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 09.05.2024 సమయం : 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో లోక్ సభ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ప్రముఖ నేతలు బహిరంగ సభల్లోను, రోడ్ షోలలోనూ కార్నర్ మీటింగ్ లలోనూ విస్తృతంగా పాల్గొంటున్నారు.
2. లోక్ సభ నాల్గవ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోది - రేపు తెలంగాణలో పలు బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు.
3. దేశంలో పేద ప్రజలు, రాజ్యాంగం వల్లనే పురోభివృద్ధి సాధించారని, ఇప్పుడు అదే రాజ్యాంగం కల్పించిన ప్రయోజనాలను తొలగించాలని బిజెపి ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధి ఆరోపించారు.
4. కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన సమావేశంలో విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ జైశంకర్, మాల్దీవుల విదేశాంగ మంత్రి మూస జమీర్లు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ భద్రతా అంశాలపై చర్చించారు.

CAMPAIGNING MODI

దేశంలో లోక్ సభ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ప్రచారంలో భాగంగా బహిరంగ సభల్లోను, రోడ్ షోలలోనూ, వీధి చివరి సమావేశాల్లో పాల్గొంటున్నారు. నాల్గవ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోది - రేపు తెలంగాణకు వస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు నారాయణపేటలో జరిగే ర్యాలీలో ఆయన పాల్గొంటారు. తరువాత ఐదు గంటల పది నిమిషాలకు ఎల్బీ స్టేడియంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించే ఎన్నికల భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. కాగా, ప్రధానమంత్రి బహిరంగ సభ సందర్భంగా పోలీసులు రేపు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎల్బీ స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

NSD

RAHUL GANDHI

దేశంలో పేద ప్రజలు రాజ్యాంగం వల్లనే బలం పుంజుకున్నారని, ఇప్పుడు ఆ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లతో సహా ఇతర ప్రయోజనాలను తొలగించాలని బిజెపి ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధి ఆరోపించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఈరోజు కాంగ్రెస్ జన జాతర సభలో ప్రసంగిస్తూ ఆయన... మనందరికి విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు, ఇతర ప్రయోజనాలు రాజ్యాంగం ద్వారా వచ్చినవేనని అన్నారు. రిజర్వేషన్లు తొలగించడం ద్వారా ప్రభుత్వ రంగాలను అమ్మివేయాలన్న ఉద్దేశ్యం బిజెపికి ఉందని కూడా రాహుల్ గాంధీ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎస్.సి, ఎస్.టి., ఓబిసిలకు న్యాయం చేకూర్చేందుకు జనాభా గణన చేపడుతుందని చెప్పారు. ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మాట్లాడారు.

DESK

REV. EVE. LS POLLS 6th Phase Withdrawal:

ఆరవ విడత లోక్సభ ఎన్నికలలో అభ్యర్థిత్వ ఉపసంహరణకు ఈరోజు చివరి తేదీ. కాగా, ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 58 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈనెల 25వ తేదీన ఆరవ విడత ఎన్నికల జరగనున్నాయి. ఈ విడతలో ఢిల్లీలోని - 7 స్థానాలు, హర్యానా - 10 , ఉత్తర ప్రదేశ్ - 14, బీహార్, పశ్చిమ బెంగాల్లో చెరో - 8 స్థానాలు, ఒడిశాలో - 6 , ఝార్ఖండ్ లో - 4, జమ్మూ కాశ్మీర్ లో ఒక స్థానంలో ఎన్నికలు జరుగుతాయి. కాగా అన్ని విడతల ఓట్ల లెక్కింపు వచ్చే నెల నాలుగవ తేదీన జరుగుతుంది.

ఎన్.ఎస్.డి.

MEA MALDIVES

కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన సమావేశంలో విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ జైశంకర్, మాల్దీవుల విదేశాంగ మంత్రి మూస జమీర్లు భారత మాల్దీవుల ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ భద్రతా అంశాలపై చర్చించారు. సామర్థ్య నిర్మాణం, శిక్షణ, విపత్తు సహాయంతో పాటు, అన్ని అంశాలపై ఇరువురు నేతలు సమీక్ష జరిపారని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ ధీర్ జైస్వాల్ చెప్పారు. మాల్దీవుల్లో మిగిలి వున్న చివరి విడత సిబ్బంది గురించి రణధీర్ జైస్వాల్ వివరిస్తూ... వైమానిక వేదికల నిర్వహణ ఎంతవరకు విజయవంతంగా కొనసాగించగలమనే విషయంలో ఉభయ దేశాలు కృషి చేశాయని తెలిపారు. మన దేశ సాంకేతిక సిబ్బందిని డిప్యుటేషన్ పై పంపినట్లు చెప్పారు.

ఎన్.ఎస్.డి.

AIR INDIA

అనారోగ్యం పేరుతో విధులకు హాజరు కాకుండా 90 విమాన సర్వీసుల రద్దుకు కారణమైన 25 మంది సిబ్బందిని టాటా సంస్థకు చెందిన ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ - విధుల నుంచి తొలగించింది. అనారోగ్యం కారణం చూపిస్తున్న ఇతర సిబ్బంది కనుక ఈ సాయంత్రం లోగా విధులకు హాజరు కాని పక్షంలో వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని కూడా సంస్థ -

హెచ్చరిక జారీ చేసింది. ఇది ఇలా ఉండగా, సిబ్బంది కొరత కారణంగా ఎయిర్ ఇండియా ఈరోజు కూడా 60 విమానాలను రద్దు చేసింది.

DESK

PRESIDENT-SIVAKASI

తమిళనాడులోని శివకాశి సమీపంలో బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు దుర్ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. ఈ పేలుడులో అనేక మంది చనిపోవడం పట్ల బాధపడుతున్నట్లు రాష్ట్రపతి సామాజిక మాధ్యమం పోస్ట్ లో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎన్.ఎస్.డి

SL-PRESIDENTIAL ELECTION

శ్రీలంకలో ఈ సంవత్సరం అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయని ఆ దేశ ఎన్నికల సంఘం ప్రకటించింది. అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఒక ప్రకటనను జారీ చేస్తూ ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 మధ్యలో ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారమే అధ్యక్షుడి ఎన్నికను చేపడతామని ఈ సంఘం తెలిపింది. అంతకుముందు 2019లో అధ్యక్ష ఎన్నికలు జరగ గోటబయా రాజపక్స అధిక మెజారిటీతో విజయం సాధించింది. తరువాత దేశంలో ఆర్థిక సంక్షోభం, దేశ ప్రజల ప్రతిఘటనల కారణంగా 2022లో గోటబయా తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం, మిగిలిన పదవీ కాలానికిగాను, పార్లమెంట్ రణీల్ విక్రమ్ సింఘే ను అధ్యక్షుడిగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. ఈయన పదవీ కాలం ఈ నవంబర్ తో ముగుస్తుంది.

ఎన్.ఎస్.డి

J&K - IAF CONVOY

జమ్మూ కశ్మీర్ పూంచ్ జిల్లాలోని షాయిస్టర్ ప్రాంతంలో మే 4వ తేదీన, భారత వైమానిక దళం కాన్వాయ్ పై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకునేందుకు, భద్రతా బలగాలు ఆరవ రోజు గాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయి. కాగా ఈ దాడిలో కార్పోరల్ స్థాయి సైనికోద్యోగి

ప్రాణాలు కోల్పోయారు. సూరన్ కోట్ బెల్ట్ ప్రాంతంలోని దాదాపు 20 చదరపు కిలోమీటర్ల పరిధిలో భారత సైన్యం, పోలీసులు, సిఆర్ పీఎఫ్ భద్రతా బలగాలు గాలింపు చర్యలను మరింత వేగవంతం చేశాయని, ఆకాశవాణి జమ్ము విలేకరి తెలియజేశారు. డ్రోన్లు, వేట కుక్కలు, నిఘా పరికరాలతో సూరన్ కోట్ బెల్ట్ లోని షాయిస్టర్, గుర్సాయి, సనాయి, లాసాన, షీందారా ప్రాంతాలు, పూంచ్ జిల్లాలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఉగ్రవాదుల ఆనవాళ్లు తెలుసుకునేందుకు, ఆప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్ ల నుంచి సేకరించిన మూడు నుంచి నాలుగు చిత్రాలను భద్రతా బలగాలు విడుదల చేశాయి. ఈ కేసులో ప్రధాన నిందితులుగా అనుమానిస్తున్న ఇద్దరు ఉగ్రవాదుల ఆనవాళ్లు తెలియజేసిన వారికి, 20 లక్షల నగదు బహుమతిని ప్రకటిస్తామనే గోడ పత్రికలను సూరెన్ కోట్ లో విడుదల చేశారు. కాగా ఇప్పటివరకు దర్యాప్తులో భాగంగా, 26 మందిని అదుపులోకి తీసుకొని, మరిన్ని సంకేతాల కోసం కొన్ని సీసీటీవీ ఫుటేజ్ లను అధికారులు సమీక్షిస్తున్నారు. భద్రత బలగాలు గాలింపు చర్యలను మంగళవారం ప్రారంభించగా, రాజౌరి జిల్లాలోని సదా, కండి ప్రాంతాల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

ఎన్.ఎస్.డి

UKRAINE-PARLIAMENT

సాయుధ బలగాల్లో చేర్చుకునేందుకు కొందరు ఖైదీలను అనుమతిస్తున్న బిల్లును ఉక్రయిన్ పార్లమెంట్ నిన్న ఆమోదించింది. దేశంలో ప్రస్తుతం రష్యాతో జరుగుతున్న యుద్ధంలో సైనిక కొరత ఏర్పడిన కారణంగా ఆ దేశం ఈ చర్య తీసుకుంది. ఇక ఈ శాసనంపై పార్లమెంట్ అధ్యక్షులు, దేశాధ్యక్షుడు ఒలోదిమిర్ జెలన్ స్కీ సంతకం చేస్తే ఈ బిల్లు చట్టంగా అమల్లోకి వస్తుంది. ఈ చట్టం ప్రకారం స్వచ్ఛందంగా సైన్యంలో చేరవచ్చు. ఖైదీలలో ఒక ప్రత్యేక వర్గం వారికి మాత్రమే సైన్యంలో ప్రవేశం లభిస్తుంది. లైంగిక వేధింపులలో, మానవ హననం, తీవ్రమైన అవినీతి కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న వారికి సైన్యంలో ప్రవేశం వుండదు. కేవలం మూడు సంవత్సరాలు శిక్ష మాత్రమే మిగిలి వున్న ఖైదీలు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎన్.ఎస్.డి

WOMEN'S CRICKET  INDIA-BANGLADESH :

బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ జట్టుతో ఐదు అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ల సిరీస్ ను భారత మహిళల జట్టు 5-0 తేడాతో గెలుచుకుంది. బంగ్లాదేశ్ లోని  సిల్హెట్ వేదికగా కొద్దిసేపటి కిందట ముగిసిన ఐదో, చివరి టీ20 మ్యాచ్ లో భారత్ 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. దయాలన్ హేమలత 37 పరుగులు, స్మృతి మంధాన 33, హర్మన్ ప్రీత్ కౌర్ 30, రిచా ఘోష్ 28 పరుగులు చేశారు. అనంతరం లక్ష్య ఛేదనలో ఆతిథ్య  బంగ్లాదేశ్ ఓవర్లన్నీ ఆడి ఆరు వికెట్ల నష్టానికి 135 పరుగులు మాత్రమే చేసి ఓడిపోయింది. రితు మోని 37, షోరిఫా ఖాటున్ అజేయంగా 28 పరుగులు చేశారు. భారత బౌలర్లలో రాధా యాదవ్ మూడు, ఆశా శోభన రెండు వికెట్లు పడగొట్టారు.

ఎన్.ఎస్.డి.

**CAMPAIGN MODI:** Campaigning for the lok sabha elections in Telangana has reached its final stage. Top leaders of major parties are campaigning aggressively in public meeting, road shows and corner meetings. Prime Minsiter Narendra Modi will arrive in the State tomorrow for the last phase of campaigning. He will address a rally in Narayanpet at 3pm tomorrow later he will reach Hyderabad at 5:10pm will attend a huge public meeting organised by BJP at LB Stadium for Hyderabad, Malkajgiri, Chevella and Secunderabad parliamentary Constituencies. Police have infused traffic restrictions in and around LB stadium from 4pm to 8pm tomorrow during Modi’s public meeting

**RAHUL GANDHI:** Congress Leader Rahul Gandhi today said that poor people in the country got the strength through Constitution and alleged that BJP is trying to change it along with reservations provided by Constitution. Addressing Congress Jana Jatara sabha at Narsapur in Medak District he said that education, jobs and right to vote have all come to us through the Constitution. He said that BJP is selling public sector under taking with the intension of abolish reservations. Congress will take up census if come to power to do justice to SC/ST and BC’s. Chief Minister Revanth Reddy also spoke. DESK